జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 13,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8



## ఐనవోలు లో ఎల్లమ్మ తల్లికి పంచామృతులతో అభిషేకం


**ఐనవోలు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం నందు బుధవారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు ఎల్లమ్మ పండుగసందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, సహస్ర కుంకుమార్చన, మహనివేదన,మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అ-ర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, మరియు భక్తులు అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషిచేయాలి..

- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే రేవూరి.



2




## నిద్రమత్తులో వర్థన్నపేట అగ్నిమాపక కేంద్రం

2

**వర్ధన్నపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):**

నిద్ర మత్తులో అగ్ని మాపక శాఖ అధికారులు, పెట్రోల్ పంపులు, బార్ అండ్ రెస్టారెంట్, వైన్స్ పర్మిట్ రూమ్,రైస్ మిల్లులు, కోళ్ల ఫారాలు సినిమా థియేటర్ ,ఫంక్షన్ హాల్స్, కాటన్ మిల్లులు మార్కెట్ గోదాములు , గ్రానైట్ ఇండస్ట్రియల్, ఇతర వాణిజ్య సముదాయాలలో ఎక్కడ చూసిన అగ్నిమాపక సేఫ్టీ లేకపోవడం ఆచార్యాన్ని కలిగిస్తుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట, ఐనవోలు, రాయపర్తి మండల కేంద్రానికి నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేట అగ్ని మాపక శాఖ అలసత్వంపై నియోజకవర్గ ప్రజలలో అలజడి మొదలైంది.

## ఓ యువతా మేలుకో.... మత్తును చిత్తు చేద్దాం

- యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- డ్రగ్స్ నిర్మూలనపై టీ.ఎస్.జె.యు పోరాటం అభినందనీయం
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):**

యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.

## మిస్టరిని చేదించిన పోలీసులు..




**పరకాల, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి.**

2023 లో జరిగిన హత్య కేసును చేదించిన పోలీసులు. పరకాల పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హత్యకు సంబంధించిన వివరాలను తెలిపారు. 26. 6. 2023లో శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన వాడికారి బొందమ్మ ఆస్తి పంపకాలలో తన బిడ్డలకు ఇవ్వకుండా నిందితుడు ఇంటి రాజిరెడ్డి అడ్డుపడుతున్నాడనే కోపంతో నిందితున్ని ఇష్టమున్నట్లు తిట్టడంతో రాజిరెడ్డి ఎవరు లేని సమయంలో హత్య చేయాలని ప్రణాళిక తయారు చేసుకొని, ఆ మృతురాలని ఇంటికి పిలుచుకొని కొట్టడంతో కింద పడి చనిపోయిందని బొందమ్మ మృతదేహాన్ని ఎక్కడైనా పడేయాలనే ఉద్దేశంతో వెళుతుండగా రోడ్డుపై జనాలు సంచరించడంతో డైరెక్ట్ గా వేములవాడకు పోయి వేములవాడ నుండి పరకాలకు రావడంతో...

వివరాలు 2లో..



## నిద్రమత్తులో వర్ధన్నపేట అగ్నిమాపక కేంద్రం

**వర్ధన్నపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):** నిద్ర మత్తులో అగ్ని మాపక శాఖ అధికారులు, పెట్రోల్ పంపులు, బార్ అండ్ రెస్టారెంట్, వైన్స్ పర్మిట్ రూమ్ , రైస్ మిల్లులు, కోళ్ల ఫారాలు సినిమా థియేటర్ ,ఫంక్షన్ హాల్స్, కాటన్ మిల్లులు మార్కెట్ గోదాములు , గ్రానైట్ ఇండస్ట్రియల్, ఇతర వాణిజ్య సముదాయాలలో ఎక్కడ చూసిన అగ్నిమాపక సేఫ్టీ లేకపోవడం ఆచార్యాన్ని కలిగిస్తుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట, ఐనవోలు, రాయపర్తి మండల కేంద్రానికి నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేట అగ్ని మాపక శాఖ అలసత్వంపై నియోజకవర్గ ప్రజలలో అలజడి మొదలైంది. ఎండాకాలం సమీపిస్తున్న వేళ ఎండలు మండిపోతుండడంతో పెట్రోల్ పంపులు బార్ అండ్ రెస్టారెంట్, వైన్స్ పర్మిట్ రూమ్, కాటన్ మిల్లులు, సినిమా థియేటర్, ఫంక్షన్ హాల్స్, స్కూల్స్ ,కాలేజీలు ఇతర వ్యాపార సెంటర్లలో అగ్ని మాపక సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం వల్ల భారీగా ఆస్తి నష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మండలంలోని మేధావులు ప్రజలు గుసగుసలు వినబడుతున్నాయి. ఇటీవల ఇల్లంద యూనియన్ బ్యాంకులో షార్ట్ సర్క్యూట్ వల్ల భారీగా మంటలు చెలరేగడంతో ప్రాణాపాయ పరిస్థితి నుండి బయటపడ్డ బ్యాంక్ ఉద్యోగులు సిబ్బంది కస్టమర్లు. పెట్రోల్ పంపులు బార్ అండ్ రెస్టారెంట్ లో వైన్స్ పర్మిట్ రూములలో అగ్నిమాపక శాఖ ఎన్ఓసి రెన్యువల్ అయిపోయిన మళ్లీ రెన్యువల్ చేయకుండానే వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. అగ్నిమాపక శాఖ నిద్ర మత్తులో ఉన్నారని అనుకుంటున్నారు. చూసి చూడనట్లు వదిలేయడంతో వారి ఇష్ట రాజ్యంగా వ్యాపార సముదాయాలు నడిపించుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అగ్నిమాపక శాఖ పర్యవేక్షణ లేక ప్రమాదాలు జరుగుతున్నాయని సమాచారం. ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలిగిన ప్రభుత్వ శాఖ అధికారులైన అగ్నిమాపక శాఖ అధికారులు బాధ్యత వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మిస్టరిని చేదించిన పోలీసులు..



**పరకాల, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి :**
2023 లో జరిగిన హత్య కేసును చేదించిన పోలీసులు. పరకాల పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హత్యకు సంబంధించిన వివరాలను తెలిపారు. 26. 6. 2023లో శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన వాడికారి బొందమ్మ ఆస్తి పంపకాలలో తన బిడ్డలకు ఇవ్వకుండా నిందితుడు ఇంటి రాజిరెడ్డి అడ్డుపడుతున్నాడనే కోపంతో నిందితున్ని ఇష్టమున్నట్లు తిట్టడంతో రాజిరెడ్డి ఎవరు లేని సమయంలో హత్య చేయాలని ప్రణాళిక తయారు చేసుకొని, ఆ మృతురాలని ఇంటికి పిలుచుకొని కొట్టడంతో కింద పడి చనిపోయిందని బొందమ్మ మృతదేహాన్ని ఎక్కడైనా పడేయాలనే ఉద్దేశంతో వెళుతుండగా రోడ్డుపై జనాలు సంచరించడంతో డైరెక్ట్ గా వేములవాడకు పోయి వేములవాడ నుండి పరకాలకు రావడంతో చీకటి పడగా ధర్మారం శివారులోని కెనాల్ కాలువ వద్ద మృతదేహాన్ని పడేసి ఆమెపై బండరాయివేసి ఆమే బంగారం తిసుకొని వెళ్లినట్లు తెలిపినట్లు తెలిపారు. దీనికోసం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రత్యేక చొరవ శాయంపేట సిఐ రంజిత్ కుమార్, పరకాల సిఐ క్రాంతికుమార్ లు టీం గా ఏర్పడి నిందితుని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు కృషి చేసిన సీఐలను, కానిస్టేబులను ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, పరకాల ఏసీపీ సతీష్ బాబు లు సన్మానించి అభినందనలు తెలిపారు.

## వాహనాల్లో పరిమితికి మించి కూలీలను ఎక్కించవద్దు

**- వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు**



**వెంకటాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ సమీపంలోని ముత్తరం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు మిర్చి కోతలకు కూలీలను బొలెరో,ట్రాక్టర్ లలో తరలించే క్రమంలో వాహన పరిమితికి మించి కూలీలను ఎక్కించకూడదని ప్రమాదాలపై రైతులకు,డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనానికి తగిన ధ్రువ పత్రాలు,డ్రైవర్ సరైన లైసెన్స్ కలిగి ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులు, ఆలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేయాలి..



**పరకాల, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి :**

పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల 'మహాదేవ కన్వెన్షన్ హాల్" లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పరకాల పట్టణం, పరకాల, నడికూడ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షుడు దొమ్మడి సాంబయ్యలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, దొమ్మడి సాంబయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ ఏడాది పాలనలో ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, కింటా సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, బిసి కమిషన్, కుల గణన, ఉద్యోగ నియామకాలు వంటి ఇలా అనేక పథకాలు ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని, అలాగే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసే అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ డిపార్ట్మెంట్ల నాయకులు పాల్గొన్నారు.

# ఓ యువతా మేలుకో.... మత్తును చిత్తు చేద్దాం

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**






యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా టీఎస్ జెయు చేస్తున్న కృషిని కొనియాడారు. వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు.డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డు పడతాయన్న విషయం గురించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ లో ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. దశలవారీగా అన్ని జిల్లాలలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, ఎమ్మార్వో ఎండి ఇక్బాల్, కెఎంసి ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి, సిఐలు గోపి, వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, నార్కోటిక్ సీఐ రవీందర్, డిపిఆర్ఓ అయూబ్ అలి, జూడ అసోసియేషన్ బాధ్యులు శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎన్సిసి, టీఎన్జీవోస్ మరియు యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని వర్గాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ములుగు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాజు వర్ధన్, రంజిత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జనగామ జిల్లా అధ్యక్షులు నరేందర్ మరియు సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల టిఎస్ జేయు యూనియన్ బాధ్యులుముత్యం ముఖేష్ గౌడ్, మహమ్మద్ రియాజ్, జి ఆంజనేయులు, మెరుగు విష్ణుమోహన్ పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగపురి నాగరాజు, పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రావుల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు, లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్, నీరుటి శ్రీహరి, భాగ్యరాజు, కోశాధికారి బత్తుల సత్యం, అవినాష్, అడప అశోక్, మోహన్ రావు, మంతెన సురేష్, కమల్, బొక్క రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పాల్గొన్న బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి



**నర్సంపేట/ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రామచందర్ రెడ్డి, గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో వాసవి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళి కృష్ణ పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ఉపాధ్యాయులను అభ్యర్థించ వలసింది గా కార్యకర్తలను పిలుపు నివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్ మరియు సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ బకెట్ బిర్యాని పాయింట్ కు జరిమానా..!!

**-పక్కా సమాచారంతో దాడులు**

**-ఆహార పదార్థాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్నందుకు రూ.20 వేలు పెనాల్టీ**




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగర పరిధి ఫోర్ట్ రోడ్ లో గల రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ యాజమాన్యానికి బల్దియా అధికారులు రూ. 20 వేలు జరిమానా విధించారు. ఫ్రిడ్జ్లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు వాడుతున్నారనే పక్కా సమాచారంతో దాడులు జరిపారు. బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి, బల్దియా శానిటేషన్ అధికారులు ప్లాస్టిక్ రైడ్ బృందం సంయుక్తం గా బుధవారం ఫోర్ట్ రోడ్ లోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఫ్రిడ్జి లో నిల్వ ఉంచిన బిర్యాని గుర్తించడం జరిగిందని, అంతే కాకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహణ కొనసాగుతున్నట్లు గుర్తించి కమిషనర్ ఆదేశాల మేరకు పెనాల్టీ విధించడం జరిగిందని ఇదే తరహా విధానాలు పునరావృతం ఐతే సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని సిఎంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏంహెచ్ఓ డా.రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, హెల్త్ అసిస్టెంట్ నరేష్, జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరగాలి

**- డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్– ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఓపిఓ ల శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను సంపూర్ణంగా చదవాలని చెప్పారు. పిఓ, ఓపీవోలు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిసు_్తన్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఓపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని, ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం –16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని తెలిపారు. అలాగే స్టాట్యూరీ, నాన్ స్టాట్యూరీ కవర్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిఓలు ఓపీవోలకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించి వారిలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి



**కొత్తగూడ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
కొత్తగూడ మండల కేంద్రం లో జాతిని జాగృతం చేసి బంజారాల ఇలావేల్పు అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా ఈ నెల 21 న కొత్తగూడ మండల కేంద్రం లోని సేవాలాల్ మహారాజ్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు బానోత్ నెహ్రూ నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లో జయంతి నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఎంపీడీఓ గారిని కలిసి అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. మండల కేంద్రం లోని ఇల్లందు రహదారిలో ఉన్న సేవాలాల్ మహారాజ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 21న జరుగు జయంతి కార్యక్రమానికి ప్రతి తండా నుండి పెద్దలు, జాతి ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు యువకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నిర్వహణ కమిటీ నాయకులు రావోజీ నాయక్, హరిలాల్ నాయక్, రూప్ల నాయక్, రవి నాయక్, రాజన్న,పరమేశ్, రమేష్,సంతోష్, యాకస్వామి, సురేష్, గోపీచంద్ ,నరేష్, అశోక్, మహేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేవారు పేర్లు నమోదు చేసుకోవాలి



**గణపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 26 బుధవారం రాత్రి మహాశివరాత్రి జాగరణ సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహొత్సవాన్ని పురస్కరించుకొని కోటగుళ్లలో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ బుధవారం విజ్ఞప్తి చేసింది. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు కళాకారులు గ్రూప్ డాన్సులు, సోలో డ్యాన్సులు అదేవిధంగా సాంప్రదాయ నృత్యాలతో పాటు జానపద నృత్యాలకు ఆసక్తి కలిగిన బాల బాలికలకు, యువకులకు ఆహ్వానించారు పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్ ను 950-237-2026సంప్రదించాలన్నారు.

# మొదలైన మినీ సమ్మక్క సారలమ్మ జాతర

**-భక్తులకు సకల ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**-వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు**

**-వన దేవతలను దర్శించుకున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన సమ్మక్క సారలమ్మ వనదేవతలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వచ్చే భక్తులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లను చేయించారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. నేటి నుండి వారం రోజులపాటు జరిగే మినీ సమ్మక్క సారల జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాట్లను చేయించారు. మొదటి రోజు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ భక్తులతో పాటు కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ, సౌడలమ్మ లకు విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మినీ మేడారం జాతరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లు చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. దీంతో భక్తులు పిల్లాపాపలతో ఆనందంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు. మినీ మేడారంగా పిలిచే అగ్రంప్పాడు సమ్మక్క సారళమ్మ తల్లుల దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.



# బహిష్కరణకు గురైన వ్యక్తులు కామ్రేడ్ ఓంకార్ పేరు ఉచ్చరించే అర్హత లేదు

**- కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) నిరంతర కృషి**

**- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నియమ నిబంధనలకు తూట్లు పొడిచి బహిష్కరణకు గురైన వ్యక్తులు కామ్రేడ్ ఓంకార్ పేరుగాని ఎం సిపిఐ పేరు గాని ఉపయోగించుకునే నైతిక అర్హత, హక్కు లేవని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు. బుధవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టాక మనువాద నియంతృత్వం పెరిగిపోతున్నదని దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రచార ఆందోళన పోరాటాలకు ముందుకు సాగలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగే విధంగా కృషి పెంచాలని చిన్నచిన్న విభేదాలతో చీలిపోయిన కమ్యూనిస్టు పార్టీలు ఒకటిగా కలిసి పోవాలని అన్నారు. ఆ దిశలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ ముందు పీఠాన నిలిచి ఎంసిపి పార్టీని స్థాపించి ఎంసిపిఐ గా ఏంసిపిఐ (యు)గా రూపాంతరం చెందిందని ఎన్నో త్యాగాలతో ఎంసిపి, ఎంసిపిఐ ప్రస్తుతం ఎంసిపిఐ(యు) గా ప్రజా పోరాటాల నిర్వహిస్తూ దేశవ్యాప్త కార్యక్రమాలను చేపడుతూ విలువలతో నడుస్తున్నట్లు తెలిపారు. మార్క్సిస్టు యోధుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్థాపించిన పార్టీ ఆశయాల సాధనలో ముందుకు సాగుతామని చెప్పి ఆచరణలో అందుకు విరుద్ధంగా పనిచేసిన మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్య లాంటి వ్యక్తులు పార్టీ నుంచి బహిష్కరణకు గురై సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మళ్లీ వాళ్ల జీవనోపాధి ఉనికి కోసం ఓంకార్ పేరు ఉచ్చరిస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల్లోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మోర్తాల చందర్ రావు తెలంగాణ రైతు సంఘం పేరుతో దాతల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి రైతుల కోసం అని చెప్పి నమ్మించి రైతు భవన్ నిర్మించి అట్టి భవనాన్ని చివరకు తన సొంత అల్లుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి కాజేయాలని చూస్తున్న మోసకారి అని అన్నారు. ఇలాంటి పద్ధతి మానుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలోనే జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ కి పార్టీ వీళ్ళ తప్పుడు పద్ధతులపై, అక్రమాలపై పిర్యాదు చేసింది అని, జాతీయ, రాష్ట్ర ఎన్నికల కమీషన్ లో రిజిస్టర్ పార్టీ అయిన యంసిపిఐ(యు) పార్టీ హక్కులను కాపాడటం ఎన్నికల కమిషన్ అధికారులపై ఉందని చట్టరీత్యా వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంసిపిఐ(యు) డిమాండ్ చేస్తున్నది. ఈ సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్ కన్నం వెంకన్న నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ బిఎల్ఎఫ్ కన్వీనర్ ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు. 20




# ఘనంగా టిఈఈ 1104 డైమండ్ జూబ్లీ వేడుకలు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
విద్యుత్ శాఖ టిఈఈ 1104 యూనియన్ ఏర్పాటై 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా టిఈఈ 1104 యూనియన్ కంపెనీ (టిజిఎన్ పిడిసిఎల్) అదనపు కార్యదర్శి కె. రంగారావు ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ వద్ద టిఈఈ 1104 డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఈఈ 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. భూపాలపల్లి ప్రాంతీయ అధ్యక్షుడు షేక్ జహురొద్దీన్ చేతులమీదుగా టిఈఈ 1104 పతాక ఆవిష్కరణ జరిగింది. అనంతరం వారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఒంటేరు మల్లయ్య, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎం. శ్రీధర్ రెడ్డి, సెక్రెటరీ కె. శ్రీకాంత్, కార్యనిర్వహక అధ్యక్షుడు గుర్రం సుమన్, అదనపు కార్యదర్శి కె. నరేష్, కోశాధికారి బి. రాజు, సీనియర్ నాయకు లు ఎల్. కేశవరావు, పి రఘుపతి, వి. రాము, ఎం. నరేష్, బి. మురళీకృష్ణ ఎ. వేణుగోపాల్, జి. విజేం దర్, ఎన్. లావణ్య, రాజేందర్, ఎం. తిరుపతి, తదితర సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమం ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**- వరంగల్ పోలీస్ కమిషనర్**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి ):**
ఎవరైనా అక్రమంగా ఇసుక రావణా కు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపెందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమా య్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను పరిశీలించారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

# రెడ్డి సంఘం మాజీ అధ్యక్షున్ని పరామర్శించిన 'చల్లా'

**ఆత్మకూరు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు రేవూరి ప్రభాకర్ రెడ్డి గారి తండ్రి నరసింహారెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి కృపతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను

**-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
వెంకటేశ్వర స్వామి కృపతో మీ యొక్క వర్గ అభివృద్ధిని చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని తొర్రురు గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యంలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుతూ వెంకటేశ్వర, మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి, భవితవ్యాన్ని మార్చగల గొప్ప శక్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఉందని, స్వామి కృపతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానుని అన్నారు. ప్రజలతో కలిసి ఉండే నాయకురాలు ప్రజల మధ్యలో స్వామిని దర్శించుకోవడం, మతపరమైన సంస్కృతి విన్యాసాలకు ప్రాధాన్యత ఇస్తూ మాకు ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అద్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, సీనియర్ నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, అసలాది ఐలయ్య, మహేందర్ రెడ్డి, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, ఉన్నారు.

# 'డిస్నీ ల్యాండ్' లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**దామెర, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
డిస్నీల్యాండ్ ఇ-టెక్నో ఉన్నత పాఠశాలలో ఎంతో ఘనంగా, గొప్ప వేడుకగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. బుధవారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీ ల్యాండ్ పాఠశాలలో 50 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా మరికొందరు ముఖ్యమంత్రిగా, మంత్రులగా, ఎమ్మెల్యేలు గా మరియు వివిధ అధికారులుగా పని చేసి తోటి విద్యార్థులచే ఎంతో మెప్పును పొందారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠ శాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీ నివాసం, కరస్పాండెంట్ శ్రీమతి బి శోభారాణి, డైరెక్టర్లు డి రాకేష్ భాను, డి డినేష్ చందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఔన్నత్యం కలిగినదని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, బోధనా పటిమ వెలికితీయ డానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులుగా పని చేసిన విద్యార్థులు ఎంతో చక్కగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిలో జీవించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్రను ఏ. కార్తికేయ, స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఏ. వాసు, కలెక్టర్ గా ఈ. లక్ష్మీప్రసన్న, ఎంపీ గా కొలను కావ్య, మంత్రిగా పి. శ్రీజ కరస్పాండెంట్ గా, ఎం. కావ్య, డి ఈఓ గా జి. అక్షిత, యం. ఇ. ఓ. గా, డి. సంజయ్ ప్రిన్సిపాల్ గా ఏ. వరుణ్ సందేశ్ మొదలైన వారు వారి పాత్రలను ఎంతో సమర్థవ ంతంగా నిర్వహించి పాఠశాల యాజమాన్యంచే ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయిణీ, ఉపాధ్యాయులుగా మారి ఉన్నతమైన పాత్రల్లో నటిం చిన వారు నిజ జీవితంలో కూడా అంతటి గొప్పవారు కావాలని మనస్ఫూర్తిగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఆశీర్వదించింది. స్వయం పరిపాల దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యా య బృందం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఉత్తమ బోధన గావించిన ఉపాధ్యాయులకు పాఠశాల డైరక్టర్లు బహుమతులు అందించి ప్రోత్సహించారు. 24

# తెలంగాణలో బర్డ్ ఫ్లూ లక్షణాలే లేవు

**- నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**- ప్రజలు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చికెన్, గుడ్లు తినవచ్చు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవనీ, రాష్ట్ర ప్రభుత్వం వెటర్నరీ డాక్టర్లు సర్టిఫై చేసి కోళ్ళకు ఎలాంటి ఫ్లూ లక్షణాలు లేవని నిర్ధారణ చేసినట్లు నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో 99.9 శాతం బర్డ్ ఫ్లూ అనేది రాదని, ఎందుకంటే వచ్చే వేసవికాలంలో ఉష్ణోగ్రత తీవ్రత పెరుగుతుంది కనుక వైరస్ అనేది బర్డ్స్ కు సోకదు. భారతదేశ చరిత్రలోనే పౌల్ట్రీ పరిశ్రమలో పని చేసే వారికి తినేవారికి ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ సోకిన దాఖలాలు లేవనీ అన్నారు. ఇప్పటివరకు గుడ్డు కానీ చికెన్ గాని తిన్న వ్యక్తులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులు లేవని చెప్పారు. గుడ్డు చికెన్ తింటే బర్డ్ ఫ్లూ మనుషులకు సోకితే మేము మా పౌల్ట్రీ రంగం మొత్తం కలిసి గతంలోనే కోటి రూపాయల నజరానా ఇస్తామని ప్రకటించాం. కరోనా వైరస్ విజృంభించిన సమయంలో మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి కోడిగుడ్లు మరియు చికెన్ ఎంతగానో దోహద పడినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కావున ప్రజలు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నిరభ్యంతరంగా చికెన్ మరియు ఫుడ్ లో తినవచ్చని ఈ సందర్భంగా కోరారు. 19

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయము 11 కేవి ఫీడరు

**గణపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
12 గణపురం మండలం బుద్దారం 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు మరియు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని మనవి.

## భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**-భాజపాజిల్లా అధ్యక్షులు చౌడ రమేష్**



**పాలకుర్తి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో బుధవారం కన్వీనర్ పూసల శ్రీమాన్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చౌడ రమేష్ మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి అనేక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని పెండింగ్లో ఉన్న డి ఏ లను ఇప్పించారని వారిని ఎమ్మెల్సీగా గెలిపించి మండలికి పంపిస్తే ఉపాధ్యాయుల కోసం ఉద్యమించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతారని అన్నారు వారి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ప్రబారి శోభన బోయిన శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దేవర ఎల్లయ్య, రంగు రాము గౌడ్,రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధులు కడుదుల నిరంజన్ రెడ్డి ,చింత సృజన్ ,వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి రవి సీనియర్ నాయకులు వాసు యాదవ్, కమ్మగాని శ్రీకాంత్,మండల అధ్యక్షులు మారం రవికుమార్, కోడకండ్ల , రాయపర్తి ,తొర్రూరు రూరల్, మున్సిపాలిటీ,దేవరుప్పుల మండలాల అధ్యక్షులు ఉపేందర్ ,అనిల్ ,గట్టు రాంబాబు ,పైండ్ల రాజేష్, పెద్దగోని రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యు లు పల్లె కుమార్, సంపత్ ,పాలకుర్తి టౌన్ ప్రెసిడెంట్ సబ్బ సంతోష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రామారావు, నాయకులు బొచ్చు సురేష్, ధరావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫిర్యాదు లపై విచారణ ఏది

**-ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశారంటూ కాంగ్రెస్ నాయకుల వినతులు**

**-వెనకడుగు వేస్తున్న రెవెన్యూ అధికారులు**





**నర్సంపేట,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
పట్టణంలోని ప్రభుత్వ స్థలాలను పలువురు కబ్జాలు చేస్తున్నారంటూ గత పది రోజుల క్రితం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు స్థానిక ఆర్డీవో,తహసిల్దార్ లకు వినతి పత్రాలు అందజేశారు. పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు లో కొంత స్థలం మొత్తం కబ్జా చేసిందేనని, మహబూబాబాద్ రోడ్డు లో నిర్మించిన భవనం కూడా ఎటువంటి అనుమతులు గానీ,పూర్తి డాక్యుమెంట్స్ గానే లేవని,ఇతరత్రా బిల్డింగ్ లు నిర్మించి దర్జా గా కబ్జా లు చేశారని వాటిని వెంటనే ఆధీనంలోకి తీసుకొని పేదలకు పంచాలని పట్టణ అధ్యక్షుడు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. కానీ ఇంతవరకు సంబంధిత అధికారులు ఎటువంటి విచారణ కాని,చర్యలు కానీ తీసుకోకపోవడం ఏమిటని పట్టణ ప్రజలుచర్చించుకుంటున్నారు. పేదలకు ఒక న్యాయం,పెద్దలకు ఒక న్యాయమా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## ఆస్తి కోసం చనిపోయిన వ్యక్తిని మూడు రోజులుగా దహనం చేయని వైనం

**-తనకు చెందాల్సిన పొలం రిజిస్ట్రేషన్ అయ్యాకే దహనం అని -కొడుకు పట్టు నాలుగో రోజు కూడా అంత్యక్రియలు జరిగేనా**

**కొడకండ్ల /జనగామ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :**
అనారోగ్యంతో కుటుంబ పెద్ద చనిపోగా పంపకాల విషయంలో ఇప్పుడే తేల్చుకోవాలని శవాన్ని మూడు రోజులుగా ఇంట్లోనే పెట్టుకొని దహనం చేయని ఘటన మండలంలోని ఏడునూతుల గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే ఏడునూతుల గ్రామానికి చెందిన ఎలికట్ట యాదగిరి (60) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 10న (సోమవారం) మరణించాడు. చనిపోయిన యాదగిరికి ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్య రేణుక కు కొడుకు పుట్టిన అనంతరం భార్య వెళ్ళిపోగా రెండవ వివాహం అనంతరం ఒక కొడుకు, ఒక కూతురు జన్మించారు. మొదటి భార్య కుమారుడు రమేష్ (40), రెండవ భార్య పద్మ కు కలిగిన సంతానంలో కొడుకు ఉపేందర్ , కూతురు శోభ రాణి (30) కాగా, యాదగిరికి ఉన్న మొత్తం 15 ఎకరాలలో పెద్ద భార్య కొడుకు రమేష్ కు 05 ఎకరాలు, చిన్న భార్య కొడుకు ఉపేందర్ కు 05 ఎకరాలు వారి పేరు మీద పట్టా చేయించాడు. మిగిలిన 05 ఎకరాలలో రెండు ఎకరాలు అమ్మి కూతురు శోభ వివాహం జరిపించి అనంతరం మూడు ఎకరాలు అమ్మి కూతురుకు పసుపు కుంకుమ కింద హైదరాబాదులో ఇల్లు కొని ఇచ్చాడు. కాగా రెండు సంవత్సరాల క్రితం రెండవ భార్య కుమారుడైన ఉపేందర్ ఆయన వివాహం జరిగిన అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి పిల్లలు లేరు. అతని వాటాగా వచ్చిన ఐదు ఎకరాల పొలం తండ్రి యాదగిరి ఆధీనంలోనే ఉంది. అందులో నుండి మూడు ఎకరాలు పొలం అమ్మి వచ్చిన డబ్బుతో కుటుంబానికి చెందిన కొన్ని అప్పులను తీర్చుకొని మిగతా డబ్బుతో ఏడునూతుల గ్రామంలో స్థలం కొనుగోలు చేసి అందులోనే ఇంటిని నిర్మించుకున్నాడు. మిగతా రెండు ఎకరాలను తన భార్య పద్మ పేరు మీద పట్టా చేయించాడు. ఇది కాకుండా యాదగిరి పేరు మీద 17 గుంటల పొలం ఉంది. గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యానికి గురైన యాదగిరి హైదరాబాదులోని కూతురు ఇంటి వద్ద ఉంటున్నాడు. గత వారం రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురైన యాదగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మరణించాడు. శవాన్ని ఏడునూతుల గ్రామంలోని ఇంటికి తీసుకొచ్చిన అనంతరం కొడుకు రమేష్ తల్లి పేరు మీద ఉన్న రెండెకరాల పొలం, తండ్రి పేరు మీద ఉన్న 17 గుంటల పొలంలో తనకు రావలసిన వాటా తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని, అప్పటివరకు దహన సంస్కారాలు నిర్వహించబోమని భీష్మించుకొని కూర్చున్నాడు. యాదగిరి భార్య పద్మ తన పేరు మీద ఉన్న రెండు ఎకరాలు తనకే కావాలని వృద్ధాప్యంలో తనను ఎవరు పట్టించుకుంటారు అన్న నమ్మకం లేదని కావున అప్పటివరకు తన పేరు మీదనే పొలం ఉంచుకుంటానని చెప్పటంతో దహన సంస్కారాలు జరిగితే తన తల్లి తన మాట వినదని ఆమె పేరు మీద ఉన్న పొలాన్ని తన కూతురైన శోభారాణికే పట్టా చేస్తుందని, కావున తనకు ఇప్పుడే రిజిస్ట్రేషన్ కావాలని పట్టుబట్టాడు. అయితే బుధవారం సాయంత్రం వరకు ఎటు తేలకపోవటంతో గురువారం తన పేరు మీద ఎక్కాల్సిన



భూమి ఎక్కిన తర్వాతే దహన సంస్కారాలు చేస్తానని కొడుకు పట్టుబట్టినట్టు సమాచారం. కూతురు తన అత్తగారింటికి వెళ్లిపోయినట్టు సమాచారం. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రాజు తెలిపారు. మూడు రోజులైనా శవం దహనం కాకపోవడం, నాలుగో రోజుకు రిజిస్ట్రేషన్ అయితే తప్ప దహనం కాదని తెలియడంతోపాటు ఈ గొడవ ఎటు దారితీస్తుందోనని, ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎలా అని ఈ విషయంపై ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
నగరంలోని క్రిస్టియన్ కాలనీ బస్తి దవాఖాన మరియు గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని అన్నారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు కావున సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వేదవి, డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేసిన డ్రైవర్, కండక్టర్ అభినందించిన డిపో మేనేజర్




**నర్సంపేట/ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట నుండి ఒటాయి బస్సు ఎక్కి పోగుల్ల పల్లి గ్రామంలో దిగినారు దగ్గుల స్వరూప్ ప్రభాకర్ గ్రామం కరీంబాద్ వారి యొక్క సెల్ ఫోన్ సుమారు 20వేల విలువగలది బ స్సులోనే మరిచిపోయాడు అది గమనించిన కండక్టర్ కొమ్మాలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆదేశాను సారం అట్టి సెల్ ఫోన్ స్వరూప్ ఆర్టీసీ నర్సంపేట బస్టాండు యందు కంట్రోలర్ శ్రీనివాస్, ఖలీం సమక్షంలో అట్టి ప్రయాణికుడికి అందజేయడం జరిగింది. కండక్టర్ కొమ్మాలు, డ్రైవర్ మోహన్, డిపో మేనేజర్ అభినందిచడం జరిగింది.

## ఎన్నికల నోటిఫికేషన్ కు స్పీడుగా కార్యాచరణ



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ కు ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ముమ్మరంగా కసరత్తు చేస్తుంది. నేడు ఎన్నికల కమిషన్ రాష్ట్రస్థాయిలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసింది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం జెడ్పిటిసి, ఎంపీటీసీ ల రిజర్వేషన్ల పై నిర్ణయం తీసుకోవడానికి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇప్పటికే గ్రామాల్లో రాజకీయ పార్టీలు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ అభ్యర్థుల ఎంపికపై సర్వేలు నిర్వహిస్తున్నారు. అధికారులు కూడా మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీటీసీ పోలీస్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేశారు. ఈ వారంలోనే ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్నట్టు తెలుస్తుంది. గ్రామాల్లో ఇప్పటికే ఎన్నికల వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుందటంతో గ్రామాల్లో వాతావరణం వేడెక్కింది.

## త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాన్ని స్థానిక ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ కు అందజేసిన

**ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**




**ఎల్కతుర్తి ,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఏ ప్రవీణ్ కుమారు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాన్ని అందించిన ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి చరణ్ సిద్ధాంతి మాట్లాడుతూ. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో బుధవారం రోజున త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ 100 గ్రంధాలు రచించడం జరిగింది అని శ్రీకృష్ణుని నిజ భావాలు నిగూఢంగా ఆయన ముఖ్య అంశాలపై కర్మయోగం బ్రహ్మయోగం భక్తి యోగం సాక్షాత్తు భగవంతుడు తెలిపిన త్రైత సిద్ధాంత భగవద్గీత ను చదవడం ద్వారా ఆధ్యాత్మిక చింతన సర్వజ్ఞానము లభిస్తుందని పరమాత్మ ఆత్మ జీవాత్మ ల విశిష్టత గురించి తెలుసుకోవాలని ప్రతి మానవాళికి ఆదర్శకంగా ఉండే భగవద్గీత ప్రతి ఒక్కరూ దైవ జ్ఞానమార్గంలో ప్రయాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సై భగవద్గీత గ్రంధాన్ని స్వీకరించి ఇందు సనాతన ధర్మాన్ని కాపాడుతున్నారని సదానిరంజన్ సిద్ధాంతిని అభినందించారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

- చన్నూరు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా.
-యశస్విని రెడ్డి కు .ప్రజలు నీరాజనాలు.



**రాయపర్తి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** శ్రీస్వయం వ్యక్త శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో బుధవారం పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో బాణసంచా కాల్చి కోలాటల తో ఘనంగా ఏదురేగి ఆహ్వానం పలికారు. పూజార్లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభము తో స్వాగతం పలికి కళ్యాణ మండప వద్దకు తోడుకొని వచ్చారు. ప్రముఖ వైష్ణవ మందిరంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుడి, దివ్య పరిణయ (తిరుక్కళ్యాణోత్సవం తలంబ్రాలు )వేడుక కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ , జిల్లా నాయకులు అశోక్ , వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచారి, డైరెక్టర్ మహేందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయ కులు, మహిళా నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,పార్టీ శ్రేణు లు, మండల ప్రజలు ఈ వేడుకలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.

# వివేకానందుడు మన అందరికి ఆదర్శం

-మాజీ జేడీ లక్ష్మినారాయణ
-'ఆర్బిట్' లో 14వ వార్షికోత్సవ వేడుకలు



**హసన్ పర్తి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థి వివేకానందస్వామి బాటలో నడవాలని మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మినారాయణ అన్నారు. హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో 14వ వార్షికోత్సవ వేడుకలు (స్పందన్-2025) ప్రిన్సిపల్,కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ,ప్రెసిడెంట్ ఆఫ్ ది ఈవెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, గౌరవ అతిథి, సైకాలజిస్ట్, ఫౌండర్ ఆఫ్ ఈసీజీ,గూడెల్లి శివ ప్రసాద్, హోస్ట్ ఆఫ్ ది ఈవెంట్ చిట్టిరెడ్డి హారికరె డ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించారు. ముఖ్యఅతిథి వి.వి. లక్ష్మీనారా యణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి వివేకానంద స్వామిని,అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని, విద్యార్థులు భవిష్యత్తులో బంగారు బాటలు వేయా లని, తల్లిదండ్రులు, గురువులు ఎక్కడ కలుస్తారో అక్కడ విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలాగా అవుతుందని చెప్పారు. ప్రెసిడెంట్ ఆఫ్ ది ఈవెంట్ భగవాన్ రెడ్డి మాటాడుతూ ప్రతి విద్యార్థిపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టి, భవిష్యత్తులో మంచి పేరు తీసుకువచ్చేలా చదువు తోపాటు అన్ని రంగాలలో కూడా ముందు ండే విధంగా తయారు చేస్తామని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. విద్యా ర్థు లు సాంస్కృతిక కార్యక్ర మాలలో భాగంగా స్పీచెస్, స్కిట్స్, పాటలు,నృత్యాల ప్రదర్శన ద్వారా తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాన్ని పర్వ వశింపచేసేలా చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సి పల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి,డైరెక్టర్ సిహెచ్ హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి,ఉపాధ్యాయులు మధుకర్, కళ్యాణి, సారంగ పాణి, వహీదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, రాహుల్ రాజ్, ఇంద్రాణి,రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, సాయి కళ్యాణ్, రజిత, రాధిక విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# అనారోగ్యంతో అడ్వకేటు మృతి

-పరమర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):** హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన లాయర్ చిర్ర ప్రవీణ్ అనారోగ్యంతో మరణించగా నేడు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఈఈ 1104 యూనియన్ తోనే కార్మికుల సమస్యల పరిష్కారం

-కేటిపిపి టిఈఈ 1104 అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య



**గణపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** చెల్పూర్ టిఈఈ 1104 యూనియన్ తోనే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతున్నాయని కేటిపిపి టిఈఈ 1104 యూనియన్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ టిఈఈ 1104 కెటిపిపి లో 75 సం ప్లాటినం జూబ్లీ (1950 – 2025) పూర్తి చేసుకున్నందున 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రీజినల్ ప్రధాన కార్యదర్శి కనకరాజు ఆధ్వర్యంలో కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య మాట్లాడుతూ .75 సం నుండి కార్మికుల పక్షాన పోరాడే యూనియన్ 1104 ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుబంధం లేకుండా పూర్తి ఇండిపెండెన్స్ యూనియన్ అని అన్నారు. కేటిపిపి ఓ అండ్ ఎం కార్మికులకు, ఆర్టిజన్ కార్మికులకు విధుల లో సమస్యలు వచ్చినప్పుడు న్యాయపరమైనవి ఐతే తప్పకుండా 1104 యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జెన్కో ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్, జెన్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్తీశ్వర్,జెన్ కో అసిస్టెంట్ సెక్రటరీ అల్లం సంపత్ కుమార్,అడిషనల్ సెక్రటరీ దొడ్డ అనంత రామయ్య,రీజినల్ ఉపాధ్యక్షులు పాతూరి తిరుపతి,జెలెంద ర్ అసిస్టెంట్ సెక్రటరీ రవీంద్ర చారి, కూన్ సింగ్, అంకం సురేష్, చంద్రమౌళి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు దవర్ల సురేష్, రమేష్,నరేందర్ ఎల్ల స్వామి, గురువయ్య ,వసంత, అనిత, శోభ,శిరీష, సరస్వతి పాల్గొన్నారు. 32

# దుర్గమ్మ గుడికి ఎస్ .ఆర్ .ఆర్ చైర్మన్ 20,000 విరాళం



**రాయపర్తి,ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలము మైలారం గ్రామంలోత్వరలో జరుగనున్న దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా మారమ్మ పండుగ సందర్భంగా ఎస్సి కాలనీ వారికీ 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్యాలను ముందే నిర్దేశించుకోవాలి



**హసన్ పర్తి, ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యార్రం రెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల లలో లయన్స్ క్లబ్ హనుమకొండ సేవా మిత్రా క్లబ్ ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడాలని, ఆటలతో శారీరక, మానసిక అభివృద్ధి ద్వారా చదువులో రాణిస్తారని తెలిపారు. ఆటలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు క్యారం బోర్డ్, చెస్ బోర్డ్ ,షటిల్ బ్యాట్స్, టెన్నికాయిట్స్, స్కిప్పింగ్ రోప్స్,ఉన్నత పాఠశాలకి వాలీబాల్,వాలీబాల్ నెట్, క్రికెట్ కిట్, స్కిప్పింగ్ రూప్స్ అందించారు. పాస్ట్ రీజియన్ చైర్ పర్సన్,డిస్ట్రిక్ట్ కోర్ కమిటీ మెంబర్ లయన్ యర్రంరెడ్డి రంగారెడ్డి,పీజడ్సి లయన్ మిట్ట రామచంద్రారెడ్డి,దోమ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రమేష్,రాజు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు అరుణకుమారి, ఎఎల్ఎఫ్ రాణి, మాలతీదేవి, వర్ధన్ రెడ్డి, వీరస్వామి, అంజనీ దేవి, మహమూదాబాను, విద్యార్థులు పాల్గొన్నారు. 47

# 'ఆశ్రమ పాఠశాలలో ' లో ల స్వయం పరిపాలన దినోత్సవం..

-విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**దామెర, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** దామెర క్రాస్ రోడ్డు నందు గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్కరోజు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలో ఎంతో ఘనంగా, గొప్ప వేడుకగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఔన్నత్యం కలిగినదని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, బోధనా పటిమ వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులుగా పని చేసిన విద్యార్థులు ఎంతో చక్కగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిలో జీవించారని ఎమ్ఈఓ లకావత్ రాజేష్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బి సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సమ్మయ్య, సదర్ లాల్, పరశురామ్, నరహరి, భగవతి, పద్మ, హరిలాల్, లక్ష్మణ్ పాల్గొన్నారు. 50

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి-12(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కేసోజు ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అదే గ్రామానికి చెందిన అయ్యాల ఇంద్రరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధు లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి మండలం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
సన్నూరు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రజలు ఆయన ఘనంగా స్వాగతం పలికారు డప్పు చప్పులు మేళతాళాలతో బాణ సంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండపానికి తీసుకొని వెళ్లారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని ఆయన తెలిపారు. తమ ఇల వేల్పు వెంకటేశ్వర స్వామి అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మండల ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో విలసిల్లాల ని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి మాజీ జడ్పిటిసి రంగుకుమార్ గౌడ్ , పూస మధు, సురేంద్ర రాథోడ్ రంగారెడ్డిటిఆర్ఎస్ కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. 35

## మల్లక్కపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ.



**పరకాల,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నూతన గ్రామ కమిటీ నిర్మాణం పరకాల మండల ఉపాధ్యక్షులు కొమ్ముల చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి విచ్చేసి మల్లక్కపేట గ్రామ ఎమ్మార్పీ ఎస్ నూతన కమిటీని నిర్మాణం చేసి రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన అంకిత భావంతో ముందుకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా దొమ్మటి సురేందర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వి ప్రశాంత్, డి ప్రశాంత్ మాదిగలు, ప్రధాన కార్యదర్శిగా జన్ను విగ్నేష్ మాదిగను, కార్యదర్శులుగా దొమ్మటి పవన్ ప్రదీప్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా నవన్ రాజు మాదిగ, కోశాధికారిగా తిక్క అఖిల్ మాదిగ, గౌరవ సలహాదారులుగా దొమ్మాటి కృష్ణ, దుమ్మటి అంబేద్కర్, దుమ్మటి రమేష్, దుమ్మటి రాజశేఖర్ మాదిగలు, కార్య వర్గ సభ్యులుగా ఓ రాహుల్, డి రమేష్, ఓ భద్రయ్య, డి శ్రీనివాస్, డి అఖిల్ కుమార్ ,ఈ డెన్ని పాల్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మలకపేట మాదిగ కుల పెద్దలు, విద్యార్థులు వివిధ పార్టీ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. 41

## ఆసుపత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**హసన్ పర్తి, ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):**
హనుమకొండ భీమారం రోడ్ లో గల నూతన యశస్వి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యం డాక్టర్స్ లకు అభినందనలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్. హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ చైతన్య – పృధ్వీరాజ్ ఎమ్మెల్యే నాగరాజు, రాజేందర్ రెడ్డి గారికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు. ఈ కార్యక్రమంలో ఏఐపిపి నాయకులు పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం వరు ణ్, చల్లా సుమంత్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన పరకాల ప్రముఖ న్యాయవాది



- పార్టీ కండువతో ఆహ్వానించిన గుజ్జల ప్రేమేందర్ రెడ్డి.

**పరకాల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది వేముల సుధారాణి బుధవారం హనుమకొండలోని వజ్ర గార్డెన్ లో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పి. డాక్టర్ కాళీ ప్రసాద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. న్యాయవాది సుధారాణికి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాలలో బిజెపి బలోపేతంగా ఉందని రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని పేర్కొన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అకుంఠిత దీక్షతో మన జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, మాజీ పరకాల మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, ఆకుల రాంబాబు, మెంతుల సురేష్, గాజుల రంజిత్, సంగీత, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కుల నిరుద్యోగులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కుల నిరుద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 10వ తరగతి పైస్థాయి చదువుకున్న నిరుద్యోగులకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (న్యాక్ ) వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ,వసతి కల్పించి మూడు నెలలు అనగా 90 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ప్లంబర్, శానిటేషన్,కన్స్ట్రక్షన్ సూపర్ వైజర్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. వయస్సు 18 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల వారు అర్హులని తెలిపారు. ఈ ట్రైనింగ్ హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ (టీటీడిసి )యందు నిర్వహించబడును. ఈ శిక్షణలో ఉచిత యూనిఫామ్, స్టేషనరి, ఉచిత హాస్టల్ వసతి కల్పించబడునని,ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత నిర్మాణ రంగాల ప్రైవేట్ కంపెనీల యందు ప్లేస్మెంట్ కల్పించబడునని తెలిపారు. పూర్తి వివరాలకు పి అశోక్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ 9848827124,డి ప్రసాద్ సీనియర్ ఫ్యాకల్టీ 9441975438,బి సుదర్శన్ సీనియర్ డెమో 9989470292 లను సంప్రదించగలరని కోరారు.




## గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తున్న అధికారులు




- హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ ఆర్డర్ ను లెక్కచేయని వైనం
- గతంలో టెండర్ వేసిన రికార్డులు ఉన్నప్పటికీ వాటిని కూడా పట్టించుకోవడం లేదు
- దొడ్డిదారిలో పనులు నడిపిస్తున్న అధికారులు
- జాకారం గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు
- పక్కదారిలో వెళ్తున్న గాడిలో పెట్టకుండా మౌనం వహిస్తున్న మంత్రి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా ములుగు మండలం జాకారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గట్టమ్మ దేవాలయం వద్ద మినీ మేడారం జాతర జరుగుతున్న సందర్భంలో ప్రతిసారి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులైన డిఎల్పీఓ, ఎంపీఓ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించి గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూర్చేవారు. వచ్చిన ఆదాయంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం మంచి నీరు,మరుగు దొడ్లు, పారిశుద్ధ్యం నిర్వహణ,విద్యుత్ దీపాలు,బారీకేడ్ల ఏర్పాటు తదితర సౌకర్యాలు భక్తులకు కల్పించేవారు. ఈ మినీ జాతరకు అదేమి చేయకుండా సంబంధిత అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ జాకారం గ్రామ పంచాయతీ తరపున టెండర్లు వేయకుండా చేతికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని జాకారం గ్రామస్తులు అంటున్నారు. ఆ ఆదాయాన్ని ఎవరు దోచుకుంటున్నారో కూడా తెలియని విధంగా ఉందని తెలిపారు . ఇదిలా ఉండగా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా హైకోర్టు ఆర్డర్ ను సైతం లెక్క చేయకుండా,గతంలోని రికార్డులు పరిశీలించకుండా చోద్యం చూస్తున్నారు. స్థానిక మంత్రి,సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయి ఉండి కూడా జాకారం గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడుతుంటే చూస్తూ ఉంటున్నారే తప్పా అధికారులను ఆదేశించి టెండర్లు వేయలేదని గ్రామస్తులు తెలి పారు. మాటా డుతూ. . గతంలో టెండర్ వేసిన రికార్డులు ఉన్నప్పటికీ వాటిని కూడా అధికారులు,కలెక్టర్ పట్టించుకోవడం లేదని,దొడ్డి దారిలో పనులు నడిపిస్తున్నారని,దీంతో జాకారం గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉందో ప్రజలు గమనించాలని మాజీ సర్పంచ్ రమేష్ కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**పరకాల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతిచెందిన చెందిన బిఆర్ఎస్ నాయకులు తోర్నే శంకర్ రావు, నెమరుగొమ్ముల లక్ష్మణ్ రావు కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారిరువురి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని



మాజీ ఎమ్మెల్యే తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## చాపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై వ్యక్తి మృతి



**నర్సింహులపేట ఫిబ్రవరి 12 ,(ప్రజా జ్యోతి)**
రామన్నగూడెం గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య తండ్రి దుండి బిక్షం వయస్సు 45 సంవత్సరాలు చాపల వేటకు వెంకన్న చెరువు సమీపములో గుంటలో చాపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై మత్స్యకారుడు మృతి చెందాడు స్థానికులు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై సురేష్ సమాచారాన్ని తెలుసుకొని విచారించి పోస్టుమార్టం నిమిత్తం మత్స్యకారుని మృతదేహాన్ని మహబూబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది తన భర్త చేపల వేటకు వెళ్లి కరెంట్ షాక్ గురై మృతి చెందడాన్ని తన భార్యకు చెప్పడంతో బోరున విలపించారు ఊరి స్థానికులు తమ ఆర్థిక పరిస్థితిని చూసి చెలించి ప్రభుత్వం మత్స్యకారునికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్థిక సాయం చేయాలని కోరడం జరిగింది.

# రైతుల కళ్ళలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు**
**-సొంత ఖర్చులతో కాల్వలో బండ తొలగించి సాగునీరు అందిస్తున్నాం**
**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో ఇటీవల సాగునీటి కొరత సమస్య ఉండడంతో ఉన్నత అధికారులతో మాట్లాడి బయన్న వాగు రిజర్వాయర్ నుండి పాలేరు వాగు కు నీటి విడుదల చేయించారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కర్కాల చెక్ డ్యామ్ పరిశీలించి పసుపు కుంకుమ పూలు చల్లి పూజలు నిర్వహించారు. వెలికట్ట శివారు పెద్ద మంగ్య తండా పరిధిలోని ఎస్సారెస్పీ కాలువ మధ్యలో పెద్ద బండ ఉండడంతో సాగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడడం వల్ల రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో తన సొంత ఖర్చుతో బండలు తొలగి ంచి పూడికతీత పనులు చేయించి రైతులకు సాగునీరు అందేలా పనులు చేపట్టారు. పనులు పూర్తి కావడంతో రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలి ంచారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సాగునీటి సమస్య రాకుండా అధికారులతో మాట్లాడి బయన్న రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయిస్తే బిఆర్ఎస్ నాయకులు తాము సాగునీరు అంది ంచామని ప్రచారం చేయడం సిగ్గుచేట న్నారు. రైతులకు అందుబాటులో ఉండి కష్టపడేది ప్రజా ప్రభుత్వమైతే తాము చేశామని ప్రతిపక్షాలు ప్రచా రం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాగునీరు అందించేం దుకు అధికారులతో మాట్లాడి మైలా రం రిజర్వాయర్ ద్వారా 8 చెక్ డ్యామ్ లను నింపడం జరిగింద న్నారు. పెద్ద మంగ్య తండ పరిధిలో కెనాల్ కాలువ లో గత ప్రభుత్వ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలో బండ ఉండడంతో వదిలిపోయారని, దీంతో రైతులు నష్టపోకుండా తన సొంత ఖర్చుతో బండను తొలగించి సాగు నీటిని అంది ంచామన్నారు. మా ప్రభుత్వం చేసిన పనులను బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా మతిభ్రమించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయ కులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, మాలోత్ సునీత రాజేందర్, కిషన్ యాదవ్, గౌతమ్ రెడ్డి, ప్రసాద్, ఎర్ర వెంకటరెడ్డి, వెంకన్న యాదవ్, అలువాల సోమయ్య, ఎర్ర మల్లారెడ్డి, జాటోత్ రవి నాయక్, జాటోత్ రాం లాల్, జాటోత్ సంతోష్, జాటోత్ శీను, యూత్ నాయకులు రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్ నాయక్, పరశు రాములు, రమేష్ నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సిపిఐ ఆందోళన

**- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి డిమాండ్**
**- నర్సంపేట పట్టణంలో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**
**- అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**



**నర్సంపేట ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 12-2-2025 రోజున నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సి పి ఐ, యుపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగింది. నర్సంపేట పట్టణం లో నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల మరియు నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో, మరియు ద్వారకపేట రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎం సిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ , నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేయడం జరిగింది .మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని ,సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే నెలల తరబడి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వకుండా , అదే డబ్బున్న బడాబాబులు డబ్బులకు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్ఛగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు .వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో దశల వారి ఆందోళ నకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యుడివిజన్ నాయకుడు అనుమాల రమేష్, విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ,టౌన్ నాయకులు బైరబోయిన నరసయ్య జన్ను విజయ దొమ్మాటి విమల జి లక్ష్మి జే , సమ్మక్క ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ బాషను అధికార బాష చేయాలి..!

**-బాషా లిపి వ్రైటర్ ధరవత్ సాంబయ్య**



**సంగెం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
లంబాడీ బాషను అధికార బాష చేయాలని చింతలపల్లి గ్రామానికి చెందిన బాషా లిపి వ్రైటర్ ధరవత్ సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ..భారతదేశం లోని అన్ని రాష్ట్రాలలో మాట్లాడే భాష లంబాడీ బాషా అని, దేశంలో దాదాపు 25 నుంచి 30 కోట్ల లంబాడి జనాభా ఉన్నారని, అన్ని రాష్ట్రాలలో యూనివర్శి టి జీవోను విడుదల చేసి లంబాడి భాషను అధికారిక భాష చేయాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినా గిరిజన శాఖ మంత్రి లేరని, తెలంగాణలో 12700 గ్రామ పంచాయతీలు ఉండగా ,దాదాపు 60 శాతం గ్రామపంచాయతీలలో లంబాడీలు ఉన్నారని, రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు లంబాడీ బాషను అధికారికంగా ఏకగ్రీవ తీర్మానం చేసిన గ్రామ పంచాయతీలు 9618940595 నెంబర్కు వాట్సాప్ చేయగలరని బాషా లిపి వ్రైటర్ ధరవత్ సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల ప్రభాకర్ జన్మదిన వేడుకలు.

**- ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.**
**- ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న మాచర్ల ప్రభాకర్.**



**రాయపర్తి, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతీ.**
జన్మదిన సందర్బంగా క్యాంపు కార్యాలయంలోబుధ వారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న మాజీ మండల పార్టీ అధ్యక్షులు, ఉద్యమకారులు మాచర్ల ప్రభాకర్ ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చాడా రాఘవేందర్ రెడ్డి ని పరామర్శించిన ( కేయు) విద్యార్థి విభాగం నాయకుడు



**ఐనవోలు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):**
మంగళవారం వాగ్దేవి విద్య సంస్థల సెక్రటరీ చందుపట్ల దేవేందర్ రెడ్డి ,మామ చాద రాఘవేందర్ రెడ్డి హైదరాబాద్ లో కాంటినెంటల్ హాస్పటల్ లో అనారో గ్య ంతో ఉండగా హైదరాబాద్ కి వెళ్లి వారిని పసునూరి ప్రవీణ్(టోనీ) పరామర్శి ంచా రు . పూర్తి ఆరోగ్యంతో కోలుకొని ఇంటికి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా భగవం తుని కోరుకున్నట్లు విద్యార్థి విభాగం నాయకులు పసునూరి ప్రవీణ్ (టోనీ ) తెలిపారు.

# ఏ పి స్పీకర్ అయ్యన్నపాత్రుడు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**- కొత్తగూడ గంగారాం ఉమ్మడి మండలాల సిపిఐఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్**



**కొత్తగూడ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు రక్షణగా ఉన్న1/70 చట్టాన్ని రద్దు చేయమన్న ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. నేడు కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన అయ్యన్నపాత్రుడు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అభివృద్ధికి నోచుకోకుండా తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు రక్షణగా ఉన్న వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని రద్దు చేస్తే ఆదివాసి ప్రజలపై దోపిడీ పీడన అణిచివేత తీవ్రతరం అవుతుందని అన్నారు. వందలాది మంది ఆదివాసి ప్రజల ప్రాణత్యాగాలతో జరిగిన మహాతర శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటాన్ని చల్లార్చడం కోసం నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన వన్ ఆఫ్ సెవెంటీ ఆదివాసి ఏజెన్సీ ప్రాంత పేదలకు రక్షణగా నిలిచిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు అధికారులు ఆ చట్టానికి అనేక తూట్లు పొడిచి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అడవి సంపదను సహజ సంపదలను దోచుకుంటూ ఈ ప్రాంత ప్రజలల్లో పేదరికం నిరుద్యోగం వలసల పెరగటానికి కారణం అవుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీ హక్కుల రక్షణ చట్టానికి సవరణల పేరుతో అటవీ సంపదను మొత్తం అదానీ అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని దాని కుట్టలో భాగంగానే ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాటలు అన్నారని ఆరోపించారు. ఇప్పటికే ఏపీలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని అన్నారు. అయ్యన్నపాత్రుడు పై చర్య తీసుకోకపోతే తెలంగాణలో ఏజెన్సీ ప్రాంతం కూడా ఆందోళన బాట పట్టక తప్పదని అన్నారు. ఆదివాసీలు గిరిజనులు ఇతర పేదలు తమ అస్తిత్వాన్ని దెబ్బతీసే పార్టీలను దోపిడి అణిచివేత చేస్తున్న నాయకుల మాటలు చర్యలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపుని చ్చారు. ఇంకా మాస్ లైన్ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి లేదల రాజు, మండల నాయకులు గొంది సమ్మ య్య, కంగాల పాపయ్య సువర్ణపాక నాగేశ్వరరావు ముద్రబోయిన కొమ్మలు, కంగాల పాపయ్య, రాజబోయిన రాజు ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.